న్యూ గడ్డిఅన్నారంలోని పీ అండ్ టీ కాలనీలో ఎకో ఫ్రెండ్లీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రోహిత్, అర్జున్, అభిషేక్, యశ్వంత్, గోపి.. గణేశ్ యువ భక్త మండలి ఆధ్వర్యంలో పూజలు చేశారు.

డివిజన్ పరిధిలో వివిధ గణనాథుల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ టీపీసీసీ మెంబర్, దేప భాస్కర్‌రెడ్డి పూజలు చేశారు.
- ఆర్కేపురం

హనుమాన్‌నగర్‌లో గణపతి నవరాత్రి పూజల్లో పాల్గొన్న బద్దురి వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

సాయిరాం కాలనీలో భక్తులకు అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దేవీప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్ ముదిరాజ్, రమణాకర్, పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, పరమేశ్ ముదిరాజ్, శంకర్, వెంకన్న - సైదాబాద్

వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా గణపతి 37వ నవరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి. భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ వాటర్ రిసోర్స్ ఐఏఎస్ అధికారి ఎస్.వి.కృష్ణ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై గణనాథుడిని దర్శించుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, అంజయ్య, కృష్ణయ్య, సుధాకర్, జగన్, దామోదర్, అరుణ్, శ్రీనివాస్, శంకర్, సుదర్శన్ పాల్గొన్నారు.
- ఆర్కేపురం



ఎల్బీనగర్ : చైతన్యపురిలో గణనాథునికి పూజలు చేసిన ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, శరత్‌చంద్ర

బొజ్జ గణపయ్యకు పూజలు..అన్నదానాలు

గడ్డిఅన్నారంలోని మహేందర్‌రెడ్డి యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వడ్డిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్‌లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వినాయక మండపంలో పూజలకు హాజరైన బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు అమరవాది లక్ష్మీనారాయణ, పూరె లక్ష్మణ్, రవీందర్, సభ్యులు
- మలక్‌పేట



అమ్మదయకాలనీలో వినాయకుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎం.ఎం.రెడ్డి యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో పూజలకు హాజరైన కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీ, మధుసూదన్‌రెడ్డి దంపతులకు జ్ఞాపికను బహూకరిస్తున్న అసోసియేషన్ సభ్యుడు మహేందర్‌రెడ్డి, నాయకులు మడిగల లక్ష్మారెడ్డి, సందీప్, రాజు, దేవేందర్
- మలక్‌పేట



మన్సూరాబాద్‌లో వినాయకుడిని దర్శించుకుని పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

మన్సూరాబాద్ : ద్వారకానగర్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఏసీపీ క్రిష్ణయ్య, కాలనీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌చారి

దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్ – రంగారెడ్డి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వినాయక మండపంలో పూజలకు హాజరైన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్, అధ్యక్షులు పొద్దటూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రాముని రామనాథం, కోశాధికారి ఆమేటి శ్రీనివాస్, పాల మధుసూదన్
- మలక్‌పేట

సైదాబాద్ కరణ్‌బాగ్ గణేశ్ ఉత్సవ సమితి వినాయక మండపం వద్ద పూజలో పులిమేటి శ్రీహరి, మాధవి, సూర్యకళ, స్వరూప, పులిమేటి రాజేంద్ర ప్రసాద్, అక్షయ్ తేజ, గ్యాస్ గిరి, శ్రీకారం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మకల్‌పేట కన్వీనర్ గంగిశెట్టి రాజేశ్ - సైదాబాద్

పార్వతిపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



పార్వతిపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

సరస్వతి నగర్‌లో స్త్రీ సేవా శక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో అరటిపండ్లతో పూజలు చేసిన దృశ్యం

వివేకానందనగర్‌లో సునిల్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద పూజలు చేసిన దృశ్యం



ప్రైవేట్ టీచర్లకు శిక్షణ ఇప్పించాలి

ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగానే ప్రైవేట్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా ట్రస్మా ప్రధాన కార్యదర్శి ఎంఏ గుల్షాన్ అన్నారు. శనివారం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మధుసూదన్, అడ్వైజర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డితో కలిసి షెడ్యూల్ కు లాల అభివృద్ధి శాఖ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశా రు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలను 220 రోజులు నడిపించి పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. గ్రంథాలయాల్లోని పాఠ్య పుస్తకాలను ప్రైవేట్ పాఠశాలలకు అనుమతించాలని తెలిపారు. ఈ విషయాలపై శ్రీధర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.
- ఆర్కేపురం

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, డిస్ట్రిక్ వైస్ గవర్నర్ గడ్డం మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. లయన్ జిల్లా 320, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాన్యగూడ ప్రభుత్వ స్కూల్‌లో తెలుగు పండితులుగా విధులు నిర్వహిస్తున్న గోపాల్, గోవర్ధన్, దాసర్లపల్లి పాఠశాల ఉపాధ్యాయులు సల్మానుద్దిన్‌ను ఉత్తమ టీచర్లుగా ఎంపిక చేసి సన్మానించారు. కార్యక్రమంలో పాండయ్య, సురేశ్, శరత్‌చంద్ర బాబు, కందుకూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సురుసాని విట్టల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, బుచ్చయ్య గుప్త, సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- కందుకూరు

మార్పులకు అనుగుణంగా బోధన ఉండాలి

విద్యారంగంలో మార్పులకు అనుగుణంగా బోధన ఉండాలని అనిబీసెంట్ డిగ్రీ కళాశాలల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబీసెంట్ డిగ్రీ మహిళా కళాశాల ప్రెషర్స్ డేను శనివారం మన్సూరాబాద్‌లోని ఎంతా రెడ్డి గార్డెన్‌లో ఆగాజ్–2024 పేరుతో నిర్వహించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డిగ్రీ మహిళా కళాశాల ఉపాధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజవల్లి, ఏఓ రవీందర్ పాల్గొన్నారు.
- మలక్‌పేట / మన్సూరాబాద్

కాటికాపరుల సమస్యలు పరిష్కరించాలి

కాటికాపరుల సమస్యలు పరిష్కరించాలని శ్మశాన వాటికల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు బ్యాగరి సత్తయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగరి మల్లేశ్ కోరారు. మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. కాటికాపరులకు ప్రభుత్వం రూ.10లక్షలు ఇన్సూరెన్స్ చేయాలని, నెలకు రూ. 25వేలు భృతి ఇవ్వాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి రూ.25వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాగరి కుమార్, సభ్యులు బ్యాగరి లక్ష్మయ్య, నర్సింహ, మహేశ్, చెన్నయ్య, ప్రశాంత్, జానయ్య, అంజయ్య, తిరగమల్ల నర్సింహ పాల్గొన్నారు.
- కందుకూరు

హక్కుల కోసం పోరాడే ప్రజలకు తీరని నష్టం

సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 14: సీపీఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రజాతంత్ర ఉద్యమం, కార్మిక వర్గం, హక్కుల కోసం పోరాడే ప్రజలకు తీరని నష్టమని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య తెలిపారు. ఎల్బీనగర్‌లోని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డా వద్ద శనివారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డా అధ్యక్షుడు లాట్ల లక్ష్మణ్, సభ్యులు ఏ. నాగు, పి. రామస్వామి, మల్లయ్య, వెంకటేశ్వరరావు, సీహెచ్. ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పాత నేరస్తుడి అరెస్ట్

చోరీకి పాల్పడుతున్న పాత నేరస్తుడిని అరెస్ట్ చేసిన ఘటన ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్‌కు చెందిన రావిరాల సంపత్‌కుమార్ దొంగతనం కేసులో జైలుకు వెళ్లి వచ్చినా.. మార్పు రాలేదు. శుక్రవారం అర్ధరాత్రి 1:30 గంటలకు ఎల్బీనగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి టెంపుల్ కాంప్లెక్స్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయ హుండీని చోరీ చేశాడు. ఆలయం వెనుకకు హుండీని తీసుకెళ్లి డబ్బును తీసుకునేందుకు ప్రయత్నించాడు. విషయాన్ని సీసీటీవీ కెమెరాలో చూసిన పూజారి శివశంకర్ శాస్త్రి, తన సహాయకుడు నరేశ్, స్వీపర్ శివకుమార్‌తో కలిసి సంపత్‌కుమార్‌ను పట్టుకున్నారు. అతడిని పోలీసులకు అప్పగించగా రిమాండ్‌కు తరలించారు.

గణపతి లడ్డూల వేలం

చంపాపేట, సెప్టెంబర్ 14 : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని గణపతి మండపాల్లో ప్రతిష్ఠించిన విజయ వినాయక స్వామి, మూలవిరాట్ వరసిద్ధి వినాయక స్వాములోరి లడ్డూలకు శనివారం ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వాహణాధికారి ప్రేమ్‌కుమార్‌రావు ఆధ్వర్యంలో వేలం వేశారు. పారిశ్రామిక వేత్త, ఆలయ మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి సుజాత దంపతులు తన కుమారుడు సోమ్‌నాథ్‌రెడ్డితో కలిసి పాల్గొని మూలవిరాట్ వరసిద్ధి వినాయక స్వామి లడ్డూను రూ. 1.71 వేలకు కైవసం చేసుకున్నారు. మహేశ్వరం మండలం దుబ్బచర్లకు చెందిన దండువై రమేశ్‌కుమార్ జ్యోతి దంపతులు వేలం పాటలో పాల్గొని విజయ వినాయక స్వామి లడ్డూను రూ. 2.66 వేలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ వేదపండితులు సంతోష్‌కుమార్ శర్మ, శ్రవణ్ కుమార్ శర్మ, విజయ్ కుమార్ శర్మ, ఆలయ మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మాజీ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, బబ్బూరి ఆనంద్‌కుమార్‌గౌడ్, చీర తిరుమలేశ్, నాయకులు కట్ట వెంకటేశ్ పాల్గొన్నారు

సైదాబాద్ ఎలోనేహెచ్ కాలనీలో వినాయక పూజలో పాల్గొన్న బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి

కుర్మగూడలో పూజల్లో పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూమేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు మైల్‌కోల్ మహేందర్ యాదవ్, ధర్మరాజ్, దర్శనం నర్సింగ్‌రావు, శ్రీధర్

సైదాబాద్ పూసలబస్తీలోని శివాంజనేయస్వామి ఆలయం వద్ద వినాయక మండపంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందర్ రావు, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, చికోటి ప్రవీణ్‌కుమార్, కడారి రాంకుమార్, దినేష్, ఆశీష్

ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

డాక్టర్ వేముల నారాయణకు అవార్డును అందజేస్తున్న అతిథులు

సైదాబాద్, సెప్టెంబర్ 14 : యువ తేజం ట్రస్ట్, కలాం విజన్ సంస్థ ఆచార్య దేవోభవ –2024 జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు సైదాబాద్‌కు చెందిన డాక్టర్ ఎస్. విజయ్ భాస్కర్, డాక్టర్ వేముల నారాయణను ఎంపిక చేశారు. శనివారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల స్కూల్ అసిస్టెంట్లు (తెలుగు) ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విజయ్‌భాస్కర్, నారాయణకు సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి మనవడు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ద్రావిడ యూనిర్శిటీ విశ్రాంత ఉపకులపతి కంకణాల రత్తయ్య, తిరుపతి విశ్వ విద్యాలయం జువాలజీ శాఖ అధ్యక్షురాలు శిరీష, నారాయణ స్వామి, యువ తేజం ట్రస్ట్, కలాం విజన్ సంస్థ అధ్యక్షులు కరిముల్లా పాల్గొన్నారు.

విజయ్ భాస్కర్‌కు అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

మధురానగర్ కాలనీలో పూజలు నిర్వహిస్తున్న మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్ యాదవ్



కుట్టుమిషన్లు, తోపుడు బండ్లను అందజేస్తున్న జేసీఐ జాతీయ అధ్యక్షుడు జేఎఫ్ఎస్ రేకేష్ శర్మ, చిత్రంలో సామాజిక కార్యకర్త రాము

రైస్ ఏటీఎం ద్వారా సేవలు అభినందనీయం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 14 : కరోనా సమయంలో రైస్ ఏటీఎంను స్థాపించి నిరు పేదలకు చేయూతనిచ్చిన సామాజిక కార్యకర్త దోసపాటి రాము సేవలు అభినందనీయమని జేసీఐ జాతీయ అధ్యక్షుడు జేఎఫ్ఎస్ రేకేష్ శర్మ కొనియాడారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఏటీఎంను జేసీఐ ఇండియా బృందం సభ్యులు సందర్శించారు. రైస్ ఏటీఎం ఫౌండర్, చైర్మన్ దోసపాటి రాముతో కలిసి పది కుటుంబాలకు కుట్టుమిషన్లు, తోపుడు బండ్ల సామగ్రిని అందజేశారు. రేకేష్ శర్మ మాట్లాడుతూ.. దోసపాటి కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు, పిండి గిర్నీ, టిఫిన్ సెంటర్ల సామగ్రిని అందజేసి చాలామందికి ఉపాధి కల్పించినట్లు తాము తెలుసుకున్నామన్నారు. ఆయన సేవల్లో పాలు పంచుకునేందుకు తాము ముందుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసీఐ జోన్ ప్రెసిడెంట్ గోవింద్ కంకణి, జేసీ హరి కోయల్కర్, జడ్‌వీపీ జేసీ ఆయుష్ సరోగి, గౌతమ్‌కుమార్ జైన్, జడ్‌డీ మేనేజ్‌మెంట్ జడ్‌సీ జయంత్‌శెట్టి పాల్గొన్నారు.

కందుకూరు, సెప్టెంబర్ 14 : అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి జన్మదిన వేడుకల్లో మండల మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి పాల్గొని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మండల కో – ఆర్డినేటర్ ఎండీ అప్జల్ భేగ్, ఆ పార్టీ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, రాణాప్రతాప్‌రెడ్డి , మదన్‌పాల్‌రెడ్డి, పాండుగౌడ్,లచ్చనాయక్, సురుసాని జైపాల్‌రెడ్డి,ప్రశాంత్‌కుమార్, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

HEIRSHIP DECLARATION
CIVIL JUDGE JUNIOR DIVISION
TULJAPUR

Misc. Civil App. 82/2024. Exh. No.13

Where as deceased Ramakant **Anandrao Raikhelkar (Patil)** is died on 15/04/2021 and below mentioned are applicants Pushpa Ramakant Raikhelkar, R/o. Plot no. 1/A, West Marredpally, Near AOC Gate, Secunderabad, Hyderabad, Telangana-500026. **Dhiraj Ramakant Raikhelkar,** R/o. 16-11-577, Flat No. 409, Sri Shakti Apartments, Block B, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad, Telangana-500060. Current Residence: 5405 Forest Edge Drive, McDonald, P.A.-15057 USA **Wrinda Shamraj Joshi,** R/o. 16-2-740/75/75, V.K.Dhage Nagar, Gaddiannaram, Saroornagar, Hyderabad, KV Rangareddy, Telangana-500060 above all applicant's filed and application claiming they are legal heirs of deceased and same as issuing Heirship Certificate.

That the, Pushpa Ramakant Raikhelkar, R/o. Plot no. 1/A, West Marredpally, Near AOC Gate, Secunderabad, Hyderabad, Telangana-500026. **Dhiraj Ramakant Raikhelkar,** R/o. 16-11-577, Flat No.409, Sri Shakti Apartments, Block B, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad, Telangana-500060. Current Residence: 5405 Forest Edge Drive, McDonald, P.A-15057 USA. **Wrinda Shamraj Joshi,** R/o.16-2-740/75/75, V.K.Dhage Nagar, Gaddiannaram, Saroornagar, Hyderabad, KV Rangareddy, Telangana are deceased **Ramakant Anandrao Raikhelkar (Patil)** legal heirs. If anyone having objection about legal heirs the can file there objections in Hon'ble Court before one month from the Date Of declaration. If no one can filed return objection before Hon'ble Court then Hon'ble Court comes to conclusion that above mentioned applicants 1 to 3 are legal heirs and after proper evidence. Hon'ble Court issue Heirship Certificate of **Ramakant Anandrao Raikhelkar (Patil)** to applicants.

Today Date: 03-09-2024
Next Date: 21-09-2024

Sd/- ASSISTANT SUPERINTENDENT,
Civil Judge junior Division Tuljapur
(According to Hon'ble Court Order)